ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 18.05.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణలో మరింత సమర్థవంతమైన విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.
2. పర్యాటక రంగానికి రాష్ట్రంలో ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు పర్యాటక వారోత్సవాలు దోహదపడతాయని పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు . ఈరోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక వారోత్సవాలు నిర్వహిస్తున్నారు.
3. క్రీడారంగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజు నుండి ఈ నెల 23 వరకు, క్రీడా వారోత్సవాలు నిర్వహిస్తోంది.
4. రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ పెరిగే అవకాశం ఉందని వాతావరణ విభాగం హెచ్చరించింది. వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

-------------------------------

**విపత్తుల నిర్వహణ:**

ప్రపంచవ్యాప్తంగా విపత్తుల సమయంలో చేపట్టిన రక్షణ చర్యలను అధ్యయనం చేస్తూ తెలంగాణలో మరింత సమర్థవంతమైన విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు తెలిపారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడటమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని అన్నారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర

పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన, శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా ఈ రోజు హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ వద్ద నిర్వహించిన భారీ వరద మాక్ డ్రిల్‌ను సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు

హనుమకొండ జిల్లాలో కూడా ప్రకృతి విపత్తుల నిర్వహణ మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న సమ్మయనగర్, వివేక్‌నగర్, ప్రగతి నగర్, టీఎన్‌జీఓస్ కాలనీ తదితర ముంపు ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు

**పిటిసి, హైదరాబాద్, వరంగల్**

--------------------------------

**పర్యాటక వారోత్సవం:**

రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు నుంచి ఈ నెల 23 వరకు తెలంగాణ వ్యాప్తంగా పర్యాటక వారోత్సవాలను నిర్వహించనున్నట్లు పర్యాటక ,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తెలంగాణలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయని మంత్రి అన్నారు.

**ప్రెస్ నోట్**

----------------------------------

**యువజన క్రీడా ఉత్సవాలు**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యువజన క్రీడా వారోత్సవాలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈరోజు నుండి ఈ నెల 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఈ వారోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన జుంబా కార్యక్రమంలో రాష్ట్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ ఒలింపిక్

అసోసియేషన్ అధ్యక్షుడు ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీ బాలాదేవి పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన 5 కిలోమీటర్ల వాకథాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు.

**పిటిసి, హైదరాబాద్**

----------------------------

అమెరికాలో నల్లగొండ జిల్లా వాసి మృతి

అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం చెర్వుగట్టుకు చెందిన యువతి గడుసు నవ్య మృతి చెందారు. ఎంఎస్ చదివేందుకు రెండున్నర సంవత్సరాల క్రితం నవ్య అమెరికా వెళ్లారు. షికాగోలోని రూజ్వెల్ట్ యూనివర్సిటీలో చదువుతున్న నవ్య, శనివారం రాత్రి స్నేహితులతో కలిసి కారులో వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారు వెనకసీటులో కూర్చున్న నవ్యకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

**పిటిసి, నల్లగొండ**

---------------------------------

**సరస్వతి పుష్కరాలు:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఈ నెల 21 నుంచి ప్రారంభంకానున్న సరస్వతీ నది అంత్య పుష్కరాలకు హాజరుకావాలని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దేవాదాయశాఖ ఆహ్వానించింది. ఈ మేరకు మంత్రి కొండా సురేఖ, ఆలయ అర్చకులు నిన్న ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

**Ptc ,hyd**

----------------------------------

**నల్లగొండ –క్రీడలు**

నల్గొండ లో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన 2 కే మారథన్ రన్ లో నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ పాల్గొన్నారు. విద్యా గ్రామర్ స్కూల్లో నిర్వహించిన యోగ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**పిటిసి, నల్లగొండ**

----------------------

**జగిత్యాల –క్రీడలు:**

శారీరక ఆరోగ్యం తో పాటు మానసిక ఆరోగ్యం మెరుగుపడంలో క్రీడలు, వ్యాయామం ప్రధాన పాత్ర పోషిస్తాయని జగిత్యాల ఎంఎల్ఏ డాక్టర్ సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ రోజు జగిత్యాల లో నిర్వహించిన 5 కిలోమీటర్ల మారథాన్‌ను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు.

**పిటిసి, జగిత్యాల**

--------------------------

**జనగామ- మారథాన్**

జనగామ జిల్లా యువజన,క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు IDOC నుండి ధర్మ కంచ స్టేడియం వరకు నిర్వహించిన 2కే రన్ ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్ లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, RDO గోపిరామ్, వివిధ శాఖల కు చెందిన జిల్లా స్థాయి అధికారులు, యువత, క్రీడాకారులు, విద్యార్థులు, వాకర్స్ పాల్గొన్నారు.

**పిటిసి, జనగామ**

------------------------

**వనపర్తి- క్రీడలు**

క్రీడా ఉత్సవాలలో భాగంగా ఈ ఉదయం వనపర్తి ప్రభుత్వ బాలుర కళాశాల మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు నిర్వహించిన టూ కే మారథాన్ రన్ ను వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలెక్టర్

**బైట్ - ఆదర్శ్ సురభి, కలెక్టర్**

**పిటిసి, వనపర్తి**

-------------------------------

**రాజన్న సిరిసిల్ల- క్రీడలు:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో క్రీడా ఉత్సవాలను కలెక్టర్ గరీమ అగర్వాల్, జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే తో కలిసి ప్రారంభించారు.సిరిసిల్ల అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ మాట్లాడుతూ......

**బైట్ - గరిమా అగర్వాల్ బైట్**

**పిటిసి, రాజన్న సిరిసిల్ల**

----------------------------------

**ఆసిఫాబాద్ –క్రీడలు**

ఆసిఫాబాద్ లో నిర్వహించిన 2కే రన్ ను జిల్లా కలెక్టర్ హరిత, అదనపు కలెక్టర్ యువరాజ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలన్నారు. ప్రభుత్వాలు యువతకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**పిటిసి, ఆసిఫాబాద్**

---------------------------

**క్రీడలు- భద్రాద్రి**

కొత్తగూడెంలో క్రీడావారోత్సవం సందర్భంగా, ప్రకాశం స్టేడియం నుంచి కొత్తగూడెం రైల్వే స్టేషన్ వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మేయర్ మూడ్ గణేశ్ పాల్గొన్నారు.

**పీటీసీ – భద్రాద్రి కొత్తగూడెం**

--------------------------------

**ఉష్ణోగ్రతలు:**

రాష్ట్రంలో మరో మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల సెల్షియస పెరిగే అవకాశం ఉందని వాతావరణ విభాగం తెలిపింది. దీనితో ప్రజలు ఎండ వేళల్లో జాగ్రత్తగా ఉండాలని ప్రజారోగ్య విభాగం ప్రజలకు సూచించింది.

**డెస్క్**

---------------------------------

**ధాన్యం కొనుగోలు కేంద్రం:**

యాదాద్రి భువనగిరి జిల్లా వంగపల్లి వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వడ్ల కొనుగోలు ప్రక్రియను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు. రైతులు పండించిన ప్రతి గింజకు సరైన ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో లారీలు, తూకం, హమాలీలను సమయానికి అందుబాటులో ఉంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**పిటిసి, యాదాద్రిభువనగిరి**

-----------------------------------

**ఎయిడ్స్ క్యాండిల్ లైట్ డే :**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిన్న రాత్రి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సీతారాం మాట్లాడుతూ, ఎయిడ్స్ వల్ల ప్రాణాలు కోల్పోయిన లక్షలాది మందికి నివాళులర్పించడానికి, ఈ మెమోరియల్ డే ఎంతో ముఖ్యమైనదని వివరించారు.

**పిటిసి, ఆదిలాబాద్**

--------------------------------

**భూమి పూజ**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో వేద పాఠశాల నిర్మించనున్నారు. . ఈ నెల 23న టెంపుల్ సిటీ ప్రాంగణంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించిన భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, దేవాదాయ శాఖ

మంత్రి కొండా సురేఖ, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు ఛామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు నిన్న ఆహ్వానించారు.

**పీటీసీ - యాదాద్రి భువనగిరి**

**----------------------------------**

జాబ్ మేలా:

సిరిసిల్ల పట్టణంలో ఈనెల 23న జిల్లా పరిశ్ర మల శాఖ అధ్వర్యంలో భారీ జాబ్ మేళాను ఏర్పాటు చేశామని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిశ్రమల శాఖ జీఎం హనుమంత్ ఒక ప్రకటనలో తెలిపారు .

**పిటిసి - రాజన్న సిరిసిల్ల**

--------------------------------

**డే కేర్ సెంటర్:**

వయోవృద్ధుల ఆదరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక చర్యలలో ఒకటి ప్రనామ్ మల్టి సర్వీస్ డే కేర్ సెంటర్ అని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ప్రభుత్వం సౌజన్యం తో, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈరోజు జనగామ లోఏర్పాటు చేసిన ప్రణామ్ సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ ను కలెక్టర్ ప్రారంభించారు.

**పిటిసి,జనగామ**

-------------------------------